Sakshi Dt 27/11/23

# ఎయిర్‌పోర్ట్ మెట్రోకు పీఆర్ఎస్ఐ అవార్డు




సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్‌కు వార్తాలేఖ ప్రతిష్టాత్మక పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా–2023 జాతీయ అవార్డు లభించింది. జూన్ 2023 త్రైమాసికానికి సంబంధించిన వార్తాలేఖలో ఎయిర్‌పోర్ట్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ ప్రత్యేకతలు, నిర్మాణానికి ముందు చేపట్టిన పలు పనుల వివరాలు, ఎండీ ఎన్వీఎస్ రెడ్డి నిర్వహించిన క్షేత్రస్థాయి పర్యటనలు, తదితర ఆకర్షణీయమైన ఫొటోలతో ఆ ఎడిషన్‌ను ప్రచురించారు. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో ఐటీసీ లిమిటెడ్ న్యూస్ లెటర్‌తో కలిపి వార్తాలేఖ సంయుక్తంగా జాతీయ స్థాయిలో ఈ మొదటి బహుమతిని అందజేశారు. ఈ మేరకు న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ ప్రజా సంబంధాల ఉత్సవంలో ఈనెల 25న హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో సీపీఆర్వో మల్లాది కృష్ణానంద్‌కు రాజ్యసభ సభ్యుడు సుధాంశు త్రివేది, పార్లమెంటు సభ్యుడు నరేశ్ బన్సల్ సమక్షంలో స్వామి చిదానంద సరస్వతి స్వామిజీ, రిషికేశ్ ఈ అవార్డును అందజేశారు.